



కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ఆందోళన



ప్రజాశక్తి-నెల్లూరు: ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి యు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కొనసాగుతున్న ఆందోళన మంగళవారం నాటికి 15 రోజులకు చేరింది. జోరు వర్షంలో సైతం మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం గత 15 రోజుల నుండి నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అధికారులు పట్టించుకోని వ్యవహరించడం దారుణం ఈరోజు జోరు వర్షంలో సైతం ఆందోళన కొనసాగించారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం. సుధాకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. వజ్రమ్మ, ఆర్. ఎం. సునీల్, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. సుజాతమ్మ, ఏ. దేశమూర్తి, సిఐటియు నాయకులు మాలకొండయ్య, కోటేశ్వరరావు, చిట్టెమ్మ రమ ఉన్నారు.

నేడు 'అన్నదాత' సుఖీభవ..!

1.95 లక్షల మంది రైతులు - రూ.130 కోట్లు ఖాతాల్లోకి..

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నగదు రైతుల ఖాతాల్లో పడనుంది. ఈ ఏడాది ఆగస్టు 2న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి విడత లాంఛనీయంగా ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించారు. నేడు రెండో విడత వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ప్రారంభిం చను న్నారు. గత ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకూ రూ.13,500 ఖాతాల్లో జమ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకూ ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా తొలి విడతగా జిల్లా వ్యాపితంగా 1.95 లక్షల మంది రైతులకు నేడు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనున్నారు. ఎనిమిది నియోజ కవర్గాల్లో ఎంఎల్ఎలు, ఆత్మకూరు నియోజక వర్గంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభిం చనున్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు నేడు రైతుల ఖాతాల్లో పడనుంది. ప్రభుత్వ తొలిత 3.98 లక్షల మందికి జిల్లాలో ఈ పథకం అమలు చేస్తుందని, అందుకు సంబందించి ఇకెవైసి చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు పదే పదే చెప్పారు. చివరిగా జిల్లా వ్యాపితంగా ఈ పథకం కింద కూటమి ప్రభుత్వం తొలి ఏడాది అన్నదాతకు ఇస్తుంది. తొలి విడత ఈ ఏడాది ఆగస్టు 2న రాష్ట్ర వ్యాపితంగా రైతుల ఖాతాల్లో వేశారు. ప్రస్తుతం రెండో విడత రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ, కేంద్ర ప్రభుత్వ పిఎం కిసాన్ 20ని కలిపి ఇస్తుంది. 2025-26కు సంబందించి తొలివిడతలో అమలుచేసిన వారికే ఇప్పుడు రానుంది. ఉదయగిరి నియోజకవర్గంలో 45,275 మందికి రైతులకు రూ.30 కోట్లు, ఆత్మకూరులో 34,223 మంది రైతులకు రూ.22 కోట్లు, కావలిలో 18305 మందికి రూ. 11 కోట్లు, కోవూరులో 16,938 మందికి రూ.10 కోట్లు, సర్వేపల్లిలో 27,958 మందికి రూ.18 కోట్లు, నెల్లూరు 5299 మందికి రూ.3 కోట్లు, వెంకటగిరి లో 16015 మందికి రూ.10 కోట్లు, కందుకూరులో 31853 మందికి రూ. 21 కోట్లు అందివ్వనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు జమ చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 1.95,866 మందికి రూ.97 కోట్లు, పిఎం కిసాన్ కింద 1.61,358 మందికి రూ.32 కోట్లు మొత్తం రూ.130 కోట్లు నేడు రైతు ఖాతాల్లో జమచేయనున్నారు. ఎంఎల్ఎలు ముఖ్య అతిధులుగా నియోజకవర్గాల్లో కార్యక్రమం నిర్వహించనున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాపితంగా 1,95,866 మంది రైతుల ఖాతాల్లో ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇందు కోసం రూ.97 కోట్ల 933 లక్షలు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం కింద ఒక్కో రైతుకు రూ.2 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఇందు కోసం రూ.33 కోట్లు 67 లక్షలు ఖర్చు చేస్తున్నారు. మొత్తం జిల్లా వ్యాపితంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ కలిపి రూ.130 కోట్లు రైతుల ఖాతాల్లో పడనుంది. ఇది రెండో విడత. మరో విడత విడదల చేయాల్సి ఉంది. మొత్తం రూ. 20 వేల రైతులకు ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా ఈ పథకం అమలు చేస్తామని చెప్పినా కేవలం 1.95 లక్షల మందికి మాత్రమే అమలు చేస్తుంది.

1.95 లక్షల రైతులు..రూ.130 కోట్లు..!

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ రెండో విడదత నేడు రైతుల ఖాతాల్లో వేయనున్నారు. జిల్లా వ్యాపితంగా 1.95 లక్షల మందికి రూ.130 కోట్లు ఇస్తారు.

రూ.130 కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తాం..

సత్యవాణి , జెడి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పేరుతో జిల్లా వ్యాపితంగా 1.95 లక్షల మందికి రూ. 130 కోట్లు ఖాతాల్లో వేస్తున్నట్లు జిల్లా వ్యసాయం అధికారి సత్యవాణి తెలిపారు. ఇప్పటికే అనేక సార్లు రైతులతో వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఇకెవైసి చేయించారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో నేడు ఉదయం నుంచి ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

మంత్రి వ్యాఖ్యలు సరికాదు..

ప్రజా ఉద్యమాలను కించపరచొద్దు- మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-నెల్లూరు :: మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చింతారెడ్డి పాళెం జంక్షన్ ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి పనులకు సంబధించిన వివరాలు వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడిన మాటలు తమను ఎంతగానో బాధించాయని మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలో చింతారెడ్డి పాళెం జంక్షన్ అండర్ బ్రిడ్జి సాధన కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి మాట్లాడినట్లు తాము ఎప్పుడు .. అటువంటి భాషలో మాట్లాడలేదని, అంతటి భాషా పాండిత్యం తమకు లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎప్పుడు మాట్లాడరాదని, ఐదేళ్లకు ఒక సారి ఓట్లు వేసి అధికారాన్ని తమకు అప్పగించి ఎదురు చూస్తు ఉండటం తప్ప మరొక పని ఏమీ లేదని పాలక వార్గలు అభిప్రాయపడుతున్నట్లు ఉందన్నారు. చింతారెడ్డి పాళెం జంక్షన్ ప్రాంతంలోని జాతీయ రహదారికి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలంటూ పోరాట కమిటీ నిర్వహించిన మానవహారం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన కనిపిం చిందన్నారు. ప్రజల మద్దతు లేకుండా ఎటువంటి పోరాటాలు విజయవంతం కావన్నారు. ప్రజల చైతన్యం, వారి కదలికలను బట్టి పోరాటం సక్సెస్ అవుతుందన్నారు. త కార్యక్రమం అయిన తరువాత మంత్రి పి.నారాయణ స్పందించడం సంతోషకరమన్నారు.మొట్టమొదటి సారిగా విలేకర్ల సమావేశం నిర్వహించి చింతారెడ్డిపాళెం జంక్షన్ ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వివరాలు వెల్లడించారన్నారు. మూడు నెలల్లోగా ఈ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేస్తామని, ఏడాదిలోగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని బహిరంగంగా ప్రకటించారన్నారు. దీనిని ప్రజలు, ప్రజాసంఘాలు స్వాగతిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వారి ముందుకు వచ్చి మాట్లాడే సంప్రదాయాన్ని నెలకొల్పి ఉంటే నగరంలో ఇటువంటి పరిస్థితి ఏర్పడి ఉండేది కానది, ఇంత దూరం వచ్చి ఉండేది కాదన్నారు. ప్రజలు , ప్రజాసంఘాలు గట్టిగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం వల్లనే ఈ ప్రకటన చేశారన్నారు. ఇందులో ఎటువంటి రాజకీయాలు లేవన్నారు. అయితే మంత్రి నారాయణ చింతారెడ్డి పాళెం జంక్షన్ ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి పనులకు సంబధించిన వివరాలు వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడిన మాటలు తమను బాధించా యన్నారు. ప్రజలు తమ సమస్య పరిష్కారాని కిప్రభుత్వాన్ని నిలదీస్తారని, ఇది సహజంగా ఉన్న చరిత్ర అని , ఇది మంత్రి గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో లేని సమయంలో ప్రజలు చేసిన పోరాటాల్లో పాల్గొన్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలను కించపరిచే విధంగా మాట్లాడటం మంత్రికి సబబు కాదన్నారు. మంత్రి పూర్తిగా బాధ్యత తీసుకోని మూడు నెలల్లో శంఖుస్థాపన, ఏడాదిలోగా పనులు పూర్తి చేసి ప్రజల వద్ద నమ్మకాన్ని పొందాల న్నారు. ఈ సమావేశంలో పోరాట కమిటీ కన్వీనర్ కాయంబు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు కోటి రెడ్డి , కట్టా సతీష్, జూదాల సుధాకర్, ఉన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

జిల్లాకు జాతీయ 'జల సంరక్షణ' అవార్డు

ప్రజాశక్తి-నెల్లూరు : జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో కలెక్టర్ హిమాన్షు శుక్లా నేతృత్వంలో అధికారుల కనబరిచిన పనితీరుకు జాతీయస్థాయిలో అవార్డు లభించింది. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా కలెక్టర్ హిమాన్షు శుక్ల అవార్డు అందుకున్నారు. కలెక్టర్ తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. 5502 జల సంరక్షణ పనులు సమర్ధవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డును కలెక్టర్ స్వీకరించారు. నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్ధవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్ లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు.



కేంద్ర జలశక్తి మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న కలెక్టర్

'టిఆర్ఆర్'లో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. కళాశాలలో స్పాట్ అడ్మిషన్ ద్వారా అడ్మిషన్ పొందాలనుకుంటున్న విద్యార్థులు ఎవరైనా సరే తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు సెట్స్ జిరాక్స్ కాపీలతో ఈనెల 21వ తేదీలోపు లోపు కళాశాలలో సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం 500 రూపాయలు చెల్లించాలని తెలిపారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కందుకూరు : డ్రగ్స్, మద్యపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసైతే వారి భవిష్యత్తు అంధకారంలో పడుతుందని టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి చెప్పారు ఖనశా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే ఇతివృత్తంతో ప్రతిజ్ఞ చేయించారు. నశా ముక్తభారత్ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ బాధ్యులు పాల్గొన్నారు.

మహిళ నిజాయతీ

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని చెమిడిదిపాడుకు చెందిన గద్దె సువార్తమ్మ కు కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ సమీపంలో సోమవారం సాయంత్రం ఒక బంగారు గొలుసు దొరికింది. వెంటనే ఆ చైన్‌ను పట్టణ ఎస్ఐ శివ నాగరాజుకు ఆమె అందజేశారు. ఆమె నిజాయితీని ఎస్ఐ శివ నాగరాజు అభినందించారు. ఎస్ఐ శివ నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి నిజాయితీగల వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమన్నాను. చైను పోగొట్టుకున్న వారు పట్టణ పోలీస్ స్టేషన్లో తనను సంప్రదించాలని సూచించారు.



బాధితురాలికి చైన్ అందజేత

కందుకూరు టౌన్ ఎస్ఐ వాట్సాప్ గ్రూపులలో ఇచ్చిన ప్రకటనను చూసిన చైను పోగొట్టుకున్న చెమిడిదపాడు గ్రామానికి చెందిన గంగోలు లక్ష్మీ ప్రసన్న కందుకూరు పట్టణ ఎస్ఐ పులి శివ నాగరాజును కలిసి తన చైన్ ఎక్కడ పోగొట్టుకొందో తదితర వివరాలను చెప్పింది. పరిశీలించి బాధితురాలికి చైన్‌ను అందజేశారు. బాధిత మహిళ అయిన గంగోలు లక్ష్మీ ప్రసన్న ఎస్ఐకి అభినందనలు తెలిపింది.

విఆర్ఏ మృతికి సంతాపం

ప్రజాశక్తి - ఉలవపాడు : మండలం కరేడుకు చెందిన విఆర్ఏ మిడసల జయలక్ష్మి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. విధి నిర్వహణలో మృతి చెందిన జయలక్ష్మి మృతదేహాన్ని మంగళవారం వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు .గ్రామం లో మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. కరేటి కోటేశ్వరరావు, నలప రెడ్డి సుధాకర్ రెడ్డి, రామాల కృష్ణారెడ్డి, దారా శీను, వార్డు మెంబర్ బ్రహ్మయ్య, చిట్టా మహిధర్ రెడ్డి పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేసే కార్యక్రమాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ మండల వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో వైయస్సార్ విగ్రహం వద్ద ప్రజల నుండి సంతకాలు కార్యక్రమం చేపట్టారు. ఉలవపాడు మండల వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు.ఉలవపాడు వైసిపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, వెలిచెర్ల ధనుకోటి , కోటు కోటయ్య,వెలిచర్ల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది..


ప్రజాశక్తి- ఉలవపాడు : మండలంలోని మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. మండలవ్యవసాయ అధికారి, డి. విజయకుమార్ పాల్గొన్నారు. రబీ సీజన్ కు సంబంధించిన పంటల సాగుకు అవసరం మేరకు మండల పరిధిలోని అన్ని రైతుసేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వి.ఏ.ఏ, వి.హెచ్.ఏ అజయ్, ప్రియాంక పాల్గొన్నారు.

ఆలయాల పునర్నిర్మాణానికి రూ.118 కోట్లు

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో నెల్లూరుజిల్లాలోని దేవాదాయశాఖ అధికారులు, ఇంజినీర్లు, సప్తపథులతో మంత్రి సమీక్షనిర్వహించారు. జిల్లాలోని ఆలయాల పునర్నిర్మాణ పనులు, ధూపదీప నైవేద్యం పథకం అమలు, గ్రామదేవతల ఆలయాల నిర్మాణాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 58 మంది ఆలయాలను పునర్నిర్మాణం కోసం రూ. 118 కోట్లు , రాష్ట్రంలో 498 ఆలయాలను రూ.603 కోట్లతో అభివృద్ధి చేస్తు న్నామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ఆలయాల ప్రతిష్ట దిగజారిందని, మళ్లీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలల్లోనే ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి, ఆలయాల పవిత్రతను కాపాడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ధూపదీప నైవేద్యం స్కీం ద్వారా చిన్న ఆలయాలకు ఇస్తున్న రూ.5వేల నగదును రూ.10వేలకు పెంచి అందిస్తున్నట్లు చెప్పారు. ఆలయాల్లోని అర్చకులకు రూ.10వేలు నుంచి రూ.15వేలు పెంచి అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 27వేల ఆలయాలున్న మంత్రి, ప్రతి ఆలయం బాధ్యతను ప్రభుత్వం తీసుకుని, ఆ ఆలయాల ఆలనాపాలన చూస్తుందన్నారు.కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం పాల్పడదని, ప్రోత్సహించదని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. పారదర్శకంగానే పాల కవర్గాలను నియమిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో బుధవారం రైతులకు పండుగరోజు అని, రెండో విడత అన్నదాతసుఖీభవ, పిఎం కిసాన్ నిధులను రైతన్నల ఖాతాల్లో సిఎం చంద్రబాబునాయుడు జమ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు చెప్పారు. విశాఖ సిఐఐ సమ్మిట్‌లో రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఒయులు కుదుర్చుకోవడంఒ చరిత్ర అని మంత్రి తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

కులగణన చేపట్టాలి- సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు : దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని సిపిఐ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. అనంతరం ఏవో కు వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోత ఎన్నాయని విమర్శించారు. సిపిఐ నాయకులు వై ఆనం దమోహన్, ఉప్పుటూరి మాధవరావు, చేవూరి దుర్గాప్రసాద్, కల్వకురి హరిబాబు, బి బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, సుభాను ఉన్నారను.



ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కాళిదాసు వారి వీధిలో ఉన్న స్కందపురి లారీ అసోసియేషన్ యూనియన్ సభ్యులు చల్లా మురళీకృష్ణ స్థలాన్ని ఒక నాయకుడు మున్సిపల్ అధికారుల ప్రోద్బలంతో ఆక్రమించి ఇబ్బందులకు గురి చేయటం సరికాదని స్కందపురి లారీ అసోసియేషన్ కార్యదర్శి మందలపు గోపి తెలిపారు.మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. యూనియన్ సభ్యులుగా ఉన్న చల్లా మురళీకష్ణ గత కొన్ని రోజులుగా లారీ నడపకుండా ఇంటి వద్దనే ఉంటున్నారన్న విషయం తెలుసుకునేందుకు అతని వద్దకు వెళ్తే విషయం బయటపడిందన్నారు. తమ యూనియన్ సభ్యునికి న్యాయం జరగకపోతే ఆందోళన చేస్తామన్నారు. దీన్ని ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు దష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరతామన్నారు. స్కందపురి లారీ యూనియన్ ప్రెసిడెంట్ కంచర్ల మాధవ, యూనియన్ నా యకులు ఎం.బాబురావు, మస్తాన్, చవిడిబోయిన శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, శ్రీనివాస్, రమేష్ ఉన్నారు.

వెంకట కేశవరావుకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : ప్రముఖ సాహితీ సంస్థ గా పేరొందిన శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సాంస్కతిక సామాజిక సేవా కళా రంగ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ గా వాసవి సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావును శ్రీశ్రీ కళా వేదిక సిఇఒ కళారత్న, శ్రీ కత్తి మండల ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ నాగభూషణం నియమించారు. మంగళవారం జనార్ధన స్వామి ఆలయంలో డాక్టర్ కేశవరావును సన్మానించారు. ఈశ్వరీభూషణం మాట్లాడుతూ కేశవరావు సేవాభావంతో పనిచేశారన్నారు. ఆ కళావేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి,శ్రీ అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు ఇనకొల్లు మస్తానయ్య, గౌరవ అధ్యక్షులు గుండాబత్తిన వెంకటస్వామి, హిందీ మాస్టర్ సుబ్బారావు ఉన్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి..

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హితవు

ప్రజాశక్తి-కందుకూరు : హైదరాబాద్‌లో తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించి జరుగుతున్న ప్రచారాలలో ఏమాత్రం నిజం లేదని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు.. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ లోని కష్ణారెడ్డి పేటలో 2017లో 27 ఎకరాలు కొనుగోలు చేశానన్నారు. అందులో ఎలాంటి ప్రభుత్వ భూమి లేదని, స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ అధికారులు స్థలాన్ని సర్వే చేసి అనుమతులు ఇచ్చారని తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చూపించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు..25 ఏళ్ల నుంచి తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, సుమారు 100 ఎకరాల్లో లే అవుట్లు వేశానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యాపారం చేశాను తప్ప ఎక్కడా తప్పుటడుగు వేయలేదని చెప్పారు. తనకు చెడ్డ పేరు తీసుకురావాలన్న ఆలోచన చేస్తే సహించేది లేదన్నారు.కందుకూరు అభివద్ధికి సంబంధించి ఎక్కడా రాజీ పడకుండా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో సలహాలు ఇస్తే తీసుకుంటామన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు చదలవాడ కొండయ్య పాల్గొన్నారు.



మీడియాతో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో 25వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను 39 మంది లబ్ధిదారులకు మొత్తం 26.73 లక్షల రూపాయలు విలువగల చెక్కులను ఎంఎల్ఎ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు పట్టణ, మండల తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బి. కష్ణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న నివాస గృహాల వివరాలను పంచాయితీ రికార్డుల్లో నమోదు చేసి ఆన్లైన్ చేయాలని డిపిఓ శ్రీధర్ రెడ్డి గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. గుడ్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటేశ్వరరావు అధ్యక్షతన గ్రామ పంచాయతీ అధికారులతో ఆయన మంగళవారం సమీక్షించారు. ప్రతి నివాస గహానికి ఇంటి పన్ను వసూలు చేసి ఆన్లైన్ చేయాలన్నారు. మండలములోని గ్రామపంచాయతీ కార్యదర్శులుఉన్నారు.

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 20, 21వ డివిజన్ ప్రాంతాలల్లో" నూతన డివైఎఫ్ఐ జెండా" ఆవిష్కరణ కార్యక్ర మాలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రూరల్ డివైఎఫ్ఐ కార్యదర్శి గోనూ.చైతన్య, డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు, దేవతాటి. సతీష్, డబ్బుగుంట. శ్రీనివాసులు,21 డివిజన్ డి వై ఎఫ్ ఐ అధ్యక్షులు టి.సాయి కార్యదర్శి రమణ, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతు రాజు.శ్రీనివాసులు, కె.వి.పి.ఎస్ అధ్యక్షులు ఎన్. రఘురామయ్య ,20వ డివిజన్ సిపిఎం శాఖా కార్యదర్శి ఎన్. రమణయ్య, 21వ డివిజన్ శాఖ కార్యదర్శిలు ఏ .శ్రీనివాసులు, సిహెచ్ .రత్నం పార్టీ సభ్యులు, డీమార్ట్ ఆటో స్టాండ్ అధ్యక్ష ,కార్యదర్శులు ఏ.మని,ఎస్ .వెంకటముని, స్టాండ్ సభ్యులు ఉన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ఈ రోజు విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన, చిత్రాలేఖనం, క్విజ్ చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీ లను ఆర్ఎస్ఆర్ స్కూల్ హెడ్ మాస్టర్ సతీష్ కుమార్, సోషల్ టీచర్ జ్యోతి , సైన్స్ టీచర్ కమల తో పాటు ఉపగ్రంథ పాలకులు ఎస్. సునీత, కష్ణయ్య, జితేంద్ర, శశిబాబు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షణచేశారు. జిల్లా గ్రంధాలయసంస్థ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడారు.


ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక శాఖ గ్రంథాలయంలో ఐదో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు కు క్విజ్ పోటీలు నిర్వహించారు.గ్రంధ పాలకురాలు నాగరజని పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఉలవపాడు : స్థానికశాఖా గ్రంథాలయం ఉలవపాడులో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా మంగళవారం 13 మంది విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్నట్టు గ్రంథ పాలకుడు డి కోటేశ్వరావు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు సందర్భంగా అందరికీ బహుమతులు అందజేస్తామన్నారు.

రైతులను మోసగించిన ప్రభుత్వం : వైసిపి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత మోసం చేయడం బాబుకి అలవాటుగా మారిందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక డైకాస్ రోడ్ లోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్ జగన్ హయాంలో 53.58 లక్షల మందికి రైతు భరోసా అందితే వారి సంఖ్యను 46.85 లక్షల కే కుదించిన చంద్రబాబుది రైతు ద్రోహి ప్రభుత్వం అని ఆయన ధ్వజమెత్తారు. బ్లాక్ మార్కెట్లో 150 రూపాయల వరకు అధిక ధరకు అమ్ముకుంటున్న రైతులకు కనీసం యూరియా అందించలేని ప్రభుత్వం అసమర్ధతను బయటపెట్టిందన్నారు.




అక్రమ మైనింగ్‌కు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి -సైదాపురం : మండలంలోని పలు మైన్‌లను ఎంఎల్ఎ కురుగొండ్ల రామకష్ణ జిల్లా మైనింగ్ అధికారులు, స్థానిక తహశీల్దార్‌తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. దాసరి మైన్, పిబిజి మైన్, ఒగ్గు కష్ణయ్య మైన్‌లలో ఆయన తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.రెవెన్యూలో అక్రమాలు చోటుచేసుకుం టున్నాయన్నారు. మైనింగ్ పర్మిషన్ ఓ చోట తీసుకుని మరోచోట అక్రమంగా వ్యాపారులు మైనింగ్‌కు పాల్పడుతున్నారన్నారు. సిద్దలయ్య కోనకు సంబంధించి దేవుడు భూముల్లోనూ అక్రమాలు చోటుచేసు కున్నాయన్నారు. అక్రమ మైనింగ్‌పై అధికారుల చేత నివేదిక సిద్ధం చేసి అనంతరం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎంఎల్ఎ వెంట పలు శాఖల అధికారులు సైదాపురం ఎస్ఐ క్రాంతికుమార్ సిబ్బంది ఉన్నారు.



ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. రాఘవేంద్రం జిల్లాలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి స్థల ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలోని రెండు ముఖ్యమైన ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించి వాటి అనుకూలతను పరిశీలించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్ - నెల్లూరు) శ్రీధర్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ విజయ్ ఉన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దాత

అంత్యక్రియలకు సాయం అందజేత


ప్రజాశక్తి-కావలి.:కుటుంబ యజమాని అకాల మరణంతో కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బులేక దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి రాష్ట్రప్రభుత్వంతీసుకొచ్చిన పి- 4 కింద సంయుక్త సేవా సంస్థ అండగా నిలిచింది. నెల్లూరు జిల్లాకావలి నియోజకవర్గంలోని ముసునూరు గ్రామం, సాయిబాబా గిరి జన కాలనీకి చెందిన ఉప్పు టూరు రాజు (45) కూలి పనులకు, ఆయన భార్య నాగమణి ఇళ్లలో పాచి పనులకు వెళ్లేవారు. ఈ దంపతులకు ఇద్దరుకూతుళ్లు, ఒక కుమారుడు సంతానం. రాజు తల్లి అంగన్వాడీకేంద్రంలో బాధ పడుతూ మంచానికే పరిమితమయ్యారు. ఇటీవల రాజు తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఈనెల 17న మృతి చెందారు. రాజు అకాల మరణంతో కుటుంబానికి దిక్కు తోచని పరిస్థితి నెల కొంది.ఈక్రమంలోచుట్టుపక్కల వారు వారి పరిస్థితిని గమనించి ఈ విషయాన్ని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దృష్టికి తీసుకెళ్లారు.ఆయన వెంటనే సంస్థ సభ్యులకు వివరించారు. దీంతో రాజు కుటుంబానికి సంస్థ సభ్యులు రూ.12వేలు ఆర్థిక సాయం అందించారు.

మహనీయుల జీవితాలే ఆదర్శం

ప్రజాశక్తి-అనంతసాగరం:దేశం కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొని తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులు అందరూ చిరస్మరణీయులని నేటి విద్యార్థులు వారి జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ అల్లా బక్షు పేర్కొన్నారు. గ్రంథాలయ అధికారి ఆహ్వానం మేరకు తమ పాఠశాలలోని ఐదవ తరగతి విద్యార్థులతో కలిసి గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు.



ఈ సందర్భంగా విద్యార్థులు పార్య పుస్తకాల తో పాటు గ్రంథాలయ పుస్తకాలను కూడా చదవడం వల్ల మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవచ్చని సూచించారు. వారోత్స వాల్లో ఉదయం శాంతినికేతన్ ఉన్నత, ఏదు తరగతులకు, మధ్యాహ్నం జెడ్పి హైస్కూల్, వికాస్, శాంతినికేతన్ పాఠశాలల, 8, 9 తరగతుల విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి వారోత్సవాల ముగింపు రోజున బహుమతి ప్రదానం చేస్తారని తెలిపారు.


ఎంఎల్ఎలను సన్మానిస్తున్న నాయకులు

రైతు బాంధవులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-జలదంకి: ఉదయగిరి,కావలి నియోజకవర్గల్లో రైతు బాంధవులుగా పేరుపొందిన ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి లకు టిడిపి నాయకులు గోపనపాలెంకు చెందిన గండు కృష్ణారెడ్డి, బి కే అగ్రహారంకు చెందిన ఉదయగిరి నియోజకవర్గం యూనిట్ ఇన్‌ఛార్జ్ స్వర్ణ కొండప నాయుడులు ఘనంగా సన్మానించారు. మంగళవారం సంగం కాలువ వద్ద కావలి కాలువకు సోమశిల జలాలను విడుదల చేసే సందర్భంగా వీరు ఇరువురు ఎమ్మెల్యేలను దశ్శాలువలతో సత్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. దీంతో అపర భగీరథులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ రాష్ట్ర యువ నేత మంత్రి నారా లోకేష్ లు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం వారి సమస్యల పరిష్కారానికి కృషి సలుపుతున్నారు. ఈ నేపథ్యంలో కావలి కాలువ ద్వారా సోమశిల జలాలు విడుదలైతే ఈ ప్రాంతంలోని రైతాంగానికి రెండవ కారు పంటలు పండించుకునేందుకు అనుకూలంగా ఉంటుందనే రైతుల అభ్యర్థన మేరకు అధికారికంగా నీటి విడుదలకు ఎమ్మెల్యేలు ఇరువురు ముందుకు రావడం అభినందనియమని నాయకులు గండు కృష్ణారెడ్డి, స్వర్ణ కొండప నాయుడు స్వర్ణ మహేష్ నాయుడులు కొనియాడారు. ప్రతి ఇంటికి తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని వారు తెలిపారు.


మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి

ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలి

ప్రజాశక్తి-కోవూరు :పదవ తరగతిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికను అనుసరించి వాలీలో అభ్యసన సామర్థాలను మరింత పెంపొందించేలా దష్టి పెట్టాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ప్రతి విద్యార్థిలో చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు చేసేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకో వాలన్నారు. అంతకుముందు ఆయన పదవ తరగతి విద్యార్థులతో మమేకమై వారి సాధన, అభ్యసనపై విద్యార్థులతో చర్చించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా దృష్టి పెట్టారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్, జుల్ఫికర్ ఆలీ, ఉపాధ్యాయులున్నారు.



జనగణనలో కులగణన చేపట్టాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :సామాజిక న్యాయం ఆత్మగౌరవం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలని సిపిఐ దేశవ్యాప్త నిరసనలో భాగంగా స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సిపిఐ ఆత్మకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తదుపరి 11 ఏళ్ల కాలంలో దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయి దేశంలో మతోన్మాద పాలన సాగుతుంది అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పెట్రేగిపోతున్నాయి. తెలంగాణలో ప్రభుత్వ జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లు ఆమోదించాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా జనగణనలో కులగణ ను చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇంకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రభుత్వాలుగా ప్రజల సంక్షేమం మేరకు పాలన కొనసాగించాలని కోరుతున్నారు.కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, చెంచయ్య, నాగేంద్ర,వాసు, హరి రమణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పడుగుపాడు సహకార సొసైటీ ముందంజ


ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు, రైతులు

ప్రజాశక్తి-కోవూరు
జిల్లాలోని అన్ని సొసైటీల్లో పడుగుపాడు సహకార పరపతి సంఘం అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప తెలిపారు. కోవూరులో శాంతినగర్లో ఉన్న పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో మంగళవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండా ఆవిష్కరణ సందర్భంగా ప్రతిజ్ఞ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ప్రధాన ఉద్దేశం సహకార సంఘం ప్రయోజనాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ముందు సాగుతున్నారన్నారు. సహకార సంఘాలు ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒకరు అనే నినాదంతో ముందుకు సాగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల బలోపేతానికి విశేషంగా చేస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో ఈ సొసైటీ ఆధ్వర్యంలో ఇనమడుగులో పెట్రోల్ బంక్ ఏర్పాటు, రానున్న రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో గ్యాస్ ఏజెన్సీ, రేషన్ షాపు వంటి నూతన వ్యాపారాలపై దష్టి సారించడం జరుగుతుందన్నారు. రైతులు కూడా సొసైటీ అందిస్తున్న సేవలను పూర్తిస్థా యిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలు అందించడేమ కాకుండా ప్రత్యేకంగా లాకర్ సౌకర్యం కూడా ఉందని, దీనిని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. నూతనంగా ఏర్పడిన సొసైటీ పాలకవర్గం, సొసైటీని మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు చొరవ తీసుకోవాలని సూచించారు. అంతకుముందు సొసైటీ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్సుందరరెడ్డి, డీఎస్ఈవో తిరుపాల్‌రెడ్డి, ఎస్డీఎల్సీవో సుభాషిణి, సొసైటీ సీఈఓ గోవర్ధన్‌రెడ్డి, ముదివర్తి సొసైటీ సీఈఓ సురేష్‌రెడ్డి, డైరెక్టర్ జయప్రకాష్, రైతులు, కార్యాలయ ద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం

ప్రజాశక్తి-కావలి.: జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని పురస్కరించుకుని విట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చవేరా ఫర్నిచర్స్ అధినేత చెన్నావెంకట రామయ్య పాల్గొని ప్రసంగించారు. వ్యాపార రంగంలో యువత కలిగి ఉండాల్సిన లక్షణాల గురించి వివరించారు. సామాజిక స్పృహతో, సృజనాత్మకత, పాటు క్రమశిక్షణ ఉంటే మన ఆలోచనలకు రెక్కలు తప్పకవస్తాన్నారు. మరొక అతిథిగా విచ్చేసిన జలదంకి యూనియన్ బ్యాంక్



మాట్లాడుతున్న అధినేత చెన్నావెంకట రామయ్య

మేనేజర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ ఒకప్పుడు పారిశ్రామిక వ్యవస్థాపనకు కావలసిన నిధులు సమ కూర్చడానికి సొంత నిధులతోనే ప్రారంభించాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వరంగ సంస్థలు వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చిన యువతను ఒక కోటి రూపాయలతో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తయారీ సంస్థల వ్యవస్థాపనకు ఏ విధమైన భరోసా లేకుండానే లోన్ తీసుకునే ఒదుకు గల అవకాశాలను విద్యార్థుల ముం దుంచారు. ముద్ర లోన్, పిఎంఇ జి పి లోన్, వంటి మరెన్నో అవకాశాలు ఉన్నట్టు తెలిపారు. మరొక వక్తగా పల్గొన్న యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నలభై లక్షల వరకు ఉన్నత విద్య కోసం లోన్ తీసుకునే ఆకాశం విద్యార్థులు వినియో గించు కోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్. వి.అనిల్ కుమార్ వక్తలను సన్మాని ంచి ఎంత గానో అభినందించారు. ఇటు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులను చైతన్య పరిచినందుకు చైర్మన్ విద్యాధర కుమార్ రెడ్డి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లిఖిత్ రెడ్డిలు నిర్వాహకులను అభినదించారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

వ్యవసాయ కళాశాలలో 'దీక్షారంభం'

ప్రజాశక్తి-ఉదయగిరి :స్థానిక ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లోని మేకపాటి గౌతం రెడ్డి వ్యవసాయ కళాశాల లో నూతనంగా బి.ఎస్.సి హాన్స్ వ్యవసాయం లో ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థులకు దీక్షారంభం కార్యక్రమం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ జి. కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ విభాగ అధిపతులు డా.టి. గోపికృష్ణ, డా. వై. లావణ్య కుమారి, డా. ఎం, కిషన్ తేజ్. డా.ఏ.వి.ఎస్.దుర్గా ప్రసాద్, అధ్యాపకులు, పరిపాలన అధికారిణి పైకె కమల ప్రియ అధ్యాపకేతర సిబ్బంది నూతన విద్యార్థులు పాల్గొగా అనంతరం డాక్టర్ జి. కష్ణా రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ నిధుల సంఘం ద్వారా 2019 నుంచి అమలు చేయబడుతున్న ఈ కార్యక్రమాన్ని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఐ సి ఏ ఆర్ వారిచే వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో 2024 నుంచి ఆరవ డిన్స్ కమిటీ వ్యవసాయ పార్మ ప్రణాళికతో పాటు అమలు చేయవలసిందిగా జారీ చేయబడ్డ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాన్ని గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్నాం అన్నారు.


చెక్కులు అంజేస్తున్న ఎంఎల్ఎ

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి.:వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గం లోని 758 మంది కి ఇప్పటివరకు రూ. రూ.6,58,26,582 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు రూ.27,28,936 చెక్కులు అందజేశారు. రాష్ట్రంలోనే సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు. మొత్తం 1078 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 758 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని తెలిపారు.కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి కావలినియోజక వర్గంని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నా రు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో జిల్లాలోనే ప్రథమ స్థానం లో ఉందన్నారు.



ముగిసిన.క్రీడా పోటీలు

ప్రజాశక్తి-కావలి: విక్రమ సింహపురి యూనివర్సిటీ పురుషుల క్రీడా పోటీలు జవహర్ భారతిలో అట్టహాసంగా ప్రారంభమై, మంగళవారం ముగిశాయి. ఫలితాలు బాస్కెట్బాల్.జవహర్ భారతి కావలి విన్నర్స్ విఎస్ యూనివర్సిటీ కాలేజీ నెల్లూర రన్నర్స్, టెన్నిస్ సింగిల్స్.జవహర్ భారతి విన్నర్స్,వి ఎస్‌యు కాలేజీ కావలిరన్నర్స్.టెన్నిస్ డబుల్స్ జవహర్ భారతి విన్నర్స్ ఎమ్మెస్సార్ రన్నర్స్ షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ విన్నర్స్ జెవి రన్నర్స్ కృష్ణ చైతన్య నెల్లూరు, షటిల్ బ్యాడ్మింటన్ డబుల్ విన్నర్స్ జవహర్ భారతి రన్నర్స్ కష్ణ చైతన్య నెల్లూరు, ఫుట్బాల్ విన్నర్స్ కృష్ణ చైతన్య నెల్లూరు, రన్నర్స్ జవహర్ భారతి కావలి వాలీబాల్ విన్నర్స్ జెన్ ఎక్స్ నెల్లూరు రన్నర్స్ గా జోహార్ భారతి మరియు పై టోర్నమెంట్లో జవహర్ భారతి 60 పాయింట్లు సాధించి ముందంజలో ఉంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్.వెంకట్రాయలు, అబ్జర్వర్ రవీంద్రబాబు, పులివర్తి భాస్కర రావు, మణికంఠ, బ్రహ్మయ్య, శ్రీను, తిరుపాలు, శివయ్య, హమ్ రాజ్ ఫిజికల్ డైరెక్టర్లు అందరూ కలిసి ఈ టోర్నమెంటును నిర్వహించారని ప్రసాద్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ తెలియ జేశారు.

వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి-కోవూరు :కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగంలో వ్యాసరచన, వృత్యం, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 20వ తేదీ గ్రంథాలయ సమావేశ మందిరంలో జరిగే ముగింపు వారోత్సవాల సందర్భంగా బ హు మతులు

ప్రత్యేక పూజలో మన్నేటి దంపతులు

ప్రజాశక్తి-ఉదయగిరి :అయ్యప్ప స్వామి నూతన పంచలోహ విగ్రహానికి సంప్రోక్షణ పూజా కార్యక్రమం లో మన్నేటి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగిరెడ్డిపల్లి గ్రామ ంలో మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తెలుగుదేశ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి అయ్యప్ప సేవ సమాజానికి నూతన పంచలోహ విగ్రహానికి సంప్రోక్షణ గణపతి పూజ అయ్యప్ప శరణాలతో ఘనంగా పూజలు నిర్వహించారు.

విడవలూరులో పారిశుధ్యం అధ్వానం..

ప్రజాశక్తి-విడవలూరు:పారిశుధ్య లోపంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. విడవలూరులో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. రోడ్లపై చెత్తాచెదారం పేరుకు పో యింది. మురుగు నీరు కాలు వలలో కదలకుండా ఉండడంతో దోమలు ప్రబలి ప్రజలు రోగాల పాలవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం శూన్యం. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన వర్షాలు విపరీతంగా కురడంతో రోడ్లపై నీరు చేరి ఎక్కడ నీరు అక్కడే రోడ్లుచెరువులను తలపిస్తున్నాయి. గ్రామంలో పగలు రాత్రి తేడా లేకుండా దోమలు విపరీతంగా జనాలను కుట్టడంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. పంచాయతీ అధికారులు పార్కింగ్ మిషన్ గాని వాడిన దాఖలాలు లేవు అని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు చెత్త దుర్వాసన వెదజల్లుతున్న బ్లీచింగ్ చల్లిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామస్తులను పారిశుధ్య లోపం నుంచి కాపాడాలని కోరుతున్నారు.

కావలి కాలువకు నీరు విడుదల

ప్రజాశక్తి-సంగం: హెడ్ రెగ్యులేటర్ నుండి కావలి కాలువకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ,ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సాగునీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే లకు స్థానిక టిడిపి నాయకులు,ఇరిగేషన్ అధికారులు ఘన స్వాగతం పలికారు.రెగ్యులేటర్ వద్ద గంగమ్మ కి ప్రత్యేక పూజలు నిర్వహించి..కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కష్ణారెడ్డి మాట్లాడుతూ లక్ష ఎకరాలకు 10 టి ఎం సి ల నీటిని కావలి కాలువకు కేటాయిం చార న్నారు.సోమశిల చరిత్రలో మెట్ట ప్రాంతానికి రెండో కారుకి నీరు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకుని అలసత్వం వహించకుండా పంటలు పండించుకోవాలని సూచిం చారు.జిల్లాలో మంత్రుల సహకారం తో ఏ ఒక్క రైతుకు ఎరువుల కొరత లేకుండా కషి చేస్తున్నామని చెప్పారు.రేపు కావలి నియోజకవర్గంలో 19 వేల మంది రైతులకు 12 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు.



హాస్టల్‌కు టివి బహూకరణ

ప్రజాశక్తి-కావలి
కావలి ప్రభుత్వ బి.సి. బాలికల వసతి గృహం నెం.2 కు ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డిని టీ.వి. కావాలని కోరారు. విద్యార్థుల కోరికకు స్పందించి, శాంసంగ్ టీ.వి. (42 ఇంచెస్) ప్రభుత్వ బి.సి. బాలికల వసతి గృహం నెం.2 కావలికు మంగళవారం పంపారు.కార్యక్రమంలో కావలి ఏబిసిడబ్ల్యూఓ.వి.అరుణమ్మ, 26 వార్డు టీ డీపీ నాయకులు గంగినేని వెంకటేశ్వర నా యుడు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు బి.నాగేశ్వరి,బి.శ్రీకాంత్, బి.కె.చలపతి రావులు పాల్గొన్నారు. హాస్టల్‌కు టీ.వి. బహూకరించిన ఎంఎల్ఏ కావ్య కష్ణా రెడ్డికి అందజేయడం జరుగుతుందని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులున్నారు.డిస్ట్రిక్ట్, బి.సి.వెల్ఫేర్ ఆఫీసర్. పి.లక్ష్మమ్మ, కావలి అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వి. అరుణమ్మలు ధన్యవాదాలు తెలిపారు.



ఆవాజ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మర్రిపాడు
ముస్లిం మైనారిటీల హక్కుల కాపాడుకోవడం కోసమే ఆవాజ్ అని జిల్లాకార్యదర్శి షేక్ రషీద్ అన్నారు. మంగళవారం స్థానిక యుటిఎఫ్ భవనంలో 13 మంది సభ్యులు చేత ఆవాజ్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేశారు. మైనారిటీ హక్కులను కాపాడేందుకు ఆవాజ్ ఎల్లప్పుడూ పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండల ఆవాజ్ కమిటీ నూతన అధ్యక్షుడు సయ్యద్ మస్తాన్, కార్యదర్శి షేక్ కాలేషా, కోశాధికారి సయ్యద్ ముస్తఫా లతో పాటు మరో 10ని కమిటీ సభ్యులుగా ఎన్ను కున్నారు.కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఇమామ్ ఖాసిం, రహమతుల్లా, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై శిక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం
క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ (థీమ్-5) అశంపై మంగళవారం మండల స్థాయిలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు సంపూర్ణమ్మ మాట్లాడుతూ "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" అనేది పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించే ఒక కార్యక్రమం. ఇది గ్రామాలలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, సహజ వనరుల పరిరక్షణ, సురక్షితమైన తాగునీటి సౌకర్యాలను మెరుగు పరచడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రయ్య, కార్యాలయపు పరిపాలనాధికారి ఎస్‌కె మస్తాన్, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'ఎన్ఆర్ఇజిఎస్'లో నూతన మార్పులు

ప్రజాశక్తి-కోవూరు :స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఎంపీడీఓలు, డ్వామా ఏపీవోలు, పంచాయతీరాజ్ ఏఈలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులకు సంబంధించి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీహరి ఒడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రానున్న రోజుల్లో ఈ పథకం కింద చేపడుతున్న వివిధ పనులకు సంబంధించి మెటీరియల్స్, ఇసుక, కంకర, మెటల్ తదితర విషయాల్లో ఎవరూ తక్కువగా ఇస్తే వారి దగ్గరే కొనుగోలు చేయాలనే ప్రతిపాదనను ఈ సమావేశంలో చర్చించారు.. రానున్న రోజుల్లో ఈ పథకం కింద చేపట్టనున్న పనులకు నూతన నిబంధన మేర పనులు సాగే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీఓలు నగేష్‌కుమారి, నరేంద్ర, ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-విడవలూరు
విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం క్విజ్ పోటీలు మంగళవారం విడవలూరు గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం క్విజ్, పలురకాల పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో అక్షరా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు జెడ్‌పి హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి
స్థానిక డిపెప్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ ప్రాథమిక డిపెప్ పాఠశాలను ఆయన తనిఖీ చేసి ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వారు ప్రార్థనా సమయానికి పాఠశాలకు చేరుకుని ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు నీతి సూక్తులు, సీజనల్ వ్యాధులను ఏ విధంగా అరికట్టాలి అనే విషయాలు, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. అనంతరం అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు నైపుణ్యాలు వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నవని ప్రధానో పాధ్యాయురాలు వై సుబ్బమ్మ ని ఉపాధ్యాయులు ఎస్ డి జాఫర్ మొహిద్దిన్ ని అభినందించారు.

సర్వ సభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి-కావలి
కావలి మండల పరిషత్ కార్యాల యంలో మంగళవారం జరగాల్సిన మండల పరిషత్. సర్వసభ్యసమావేశం సభ్యుల గైర్హాజరుతో వాయిదా వేయబడింది. మండల పరిషత్ అధ్యక్షురాలు ఆలూరి కొండమ్మ ఆదేశాలతో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. సమావేశసమ యా నికి ఎం. పి.పి. గాని, 2రు వైస్ ఎం.పి .పి. లు గాని హాజరు కాలేదు. సమావేశానికోసం వచ్చిన 6 ఎం పి టి సి లు 12 గంటలవరకు ఎదురు చూసి, వెళ్లిపోవడంతో ఎం. పి. డి.ఓ.సి హెచ్. శ్రీదేవి సమావేశాన్ని వాయిదా వేశారు. తదుపరి తేదీని తెలియజేస్తామని ఆమె తెలిపారు.

ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి
ఉదయగిరి బిట్. 2 వెంగలరావునగర్ గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం ను మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ముఖ్యంగా విత్త నశుద్ధి పంట తొలిదశలో వాడవాల్సిన ఎరువులు వాడకం పై అవగాహన ఉండాలని తెలిపి వాటిపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి పురుగు మందులు తక్కువ గాడత కలిగిన మందులు మాత్రమే వాడాలని పలు సూచనలు చేశారు. వ్యవసాయశాఖ సిఫారసు చేసిన మందులు మాత్రం వాడాలని తెలిపారు.

మోడల్ స్కూల్‌లో మారని వంట తీరు..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండల పరిధిలోని ఏపీ స్థానిక మోడల్ పాఠశాల, కాలేజీలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు వండి పెట్టే విధానం పాత పద్ధతులను అవలంభిస్తూ జరుగుతుంది. కేవలం కట్టెల పొయ్యితోనే , వండి పెడుతున్నారు. నూతన విధానంలో గ్యాస్ సిలిండర్లను వాడకుండా, పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళ వారం పలువురు గ్రామస్తులు పరిశీలించారు. మెనూ ప్రకారం సాంబారు, వండిన కోడిగుడ్డు పొరటు సక్రమంగా లేకుండా, కొంచెం మాడినట్టు గమనించారు. ఇదే విషయాన్ని వంట మనుషులు అడుగగా కట్టలపై తో చేయలేకపోతున్నామని తెలియజేశారు. ఏదేమైనా ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గమనించి ఆ స్కూలుకు గ్యాస్ సిలిండర్ లను, వంటగదిని ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

త్వరలో ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల డాక్టర్ విజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న ఉచిత మెడికల్ క్యాంప్ వివరాలను డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ చౌదరి ఆవిష్కరించారు. డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ"ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం. వైద్య పరీక్షలు, సలహాలు, అవసరమైన మందులు పూర్తిగా ఉచితంగా అందించబడతాయని తెలిపారు. నియోజకవర్గ పేద ప్రజల కోసం నిరంతరం సేవలు అందిస్తున్న ప్రణీత్ ఆ సేవలో భాగంగా ప్రతి నెల ఆరు మండలాల్లో ఏదొక గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.క్యాంప్‌నకు సంబంధించిన తేదీలు, గ్రామ వివరాలు త్వరలో ప్రకటించబడతాయి.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ వెంకట సందీప్, డాక్టర్ కుమార్ తోడేటి అశోక్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.



రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కావలి.:సాటి మనిషి ప్రాణాలను కాపాడడం కంటేపవిత్రమైన కార్యం మరొకటి లేదని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ కె. కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కావలి శాఖ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నందు 400 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూపు పరీక్షలు నిర్వహించారు. కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడ ప్రాణాపాయం ఉంటుందో అక్కడ రెడ్ క్రాస్ప్రాణాలను కాపాడేందుకు ముందు ఉంటుందని అన్నారు. కేవలం రక్తసహాయమే కాకుండా ప్రాథమిక చికిత్స, విపత్తు నిర్వహణలో శిక్షణ ఇస్తుంద ని పేర్కొన్నారు.కళాశాల కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ , కావలి రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కళాశాలల కన్వీనర్ పి సాయి కుమార్, జూనియర్ రెడ్ క్రాస్ పాఠశాలల కన్వీనర్ జి హరినాథ్, రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.